## ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన



యాడికి, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు పలు రకాల కంపెనీలు వచ్చాయని, నిరుద్యోగ అభ్యర్థులు 266 మంది పాల్గొనగా, వారిలో 149 ఎంపికయ్యారని అందులో 54 మంది ఎంపికైన పత్రాలను పొందారని తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో శ్రీ వాసవి మాత మరియు శ్రీ చౌడేశ్వరి దేవి




యాడికి, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని వైశ్య వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి మాత మరియు సంత మార్కెట్ వీధిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి, దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు ఆలయ కమిటీ మరియు భక్తుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి అమ్మవారికి ఇష్టమైన పుష్పాలతో ప్రత్యేకంగా పూజించారు. ఈ అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించిన వారికి అఖండ కీర్తి సౌభాగ్యం కలుగుతుందని, సకల శుభాలు విజయాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా శ్రీ పెద్దమ్మ తల్లి



యాడికి, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
యాడికి మండలం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి విజయదశమి వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ పెద్దమ్మ తల్లి భక్తులకు దర్శనం ఇచ్చారు. వేద పండితుల ఆధ్వర్యంలో హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో ఉన్న పెద్దమ్మ తల్లిని పూజించడం వలన పిల్లలకు ఆరోగ్యం విద్య విజ్ఞానం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి



ఉరవకొండ, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
విజయవాడ మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ స్టేట్ కమిషన్ చైర్మన్ ని శ్యాముల్ జవహర్ ని మీనుగా గోపాల్ కలిసి ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామం నివాసి అయిన మీనుగ వెంకటేష్ ,లక్ష్మీదేవి కుటుంబంలో జరిగిన అన్యాయంపై చర్చించడం జరిగిందన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.వారి మూడవ కుమారుడు ఎం. రాజేష్ 22 సం"లు జూలై నెల 4న అనంతపురం సర్వజన ఆస్పత్రి నందు అడ్మిట్ కాగా సోమవారం కాలికి చిన్న ఆపరేషన్ చేసిన తరువాత బుధవారం ఉదయం 8 గంటలకు ఉన్నపలంగా చనిపోవడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేశారు.దీనిపై ఎఫ్ఐఆర్ నెంబర్ 126/2025 194 బి ఎన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేయడము,అలాగే ఆసుపత్రి వారు విచారణ కమిటీ వేయడము జరిగిందన్నారు. అయినా ఇంతవరకు ఏమాత్రం ఫలితం లేదు, ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యముగా వ్యవహరించిన డాక్టర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మరణానికి కారణాలు తెలియజేయలని కోరడమైనది. కలెక్టర్ కి నాలుగు సార్లు అర్జీలు ఇచ్చిన ఇంతవరకు ఏమాత్రం పట్టించుకో నందున దీనిపై మంగళవారం చైర్మన్ ని కలిసి వెంకటేష్ గారి కుటుంబానికి జరిగిన అన్యాయం పై విచారించి బాధ్యులను శిక్షించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇప్పించవలసిందిగా కోరడమైనది. మరి ఇలాంటి కష్టము ఏ తల్లిదండ్రులకు రాకూడదని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్, తల్లిదండ్రులు వెంకటేష్, లక్ష్మీదేవి ,పాల్గొన్నారు.

## నాయనవారిపల్లి గ్రామం శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు,



శింగనమల, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా సింగనమల మండలంలో నాయనవారిపల్లి గ్రామంలో శ్రీవారి సాలకట్ట బ్రహ్మోత్సవాలు అనంతరం ఎంపీడీవో భాస్కర్ ఆహ్వానం మా ఊరికి రండి బాగా జరుగుతుంది సెప్టెంబర్ 24వ తేదీ బుధవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు గురువారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి గ్రామ సర్పంచ్ కావున భక్తులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఒకే ఒక్కడు.తల నీలాల వేలం పాటదారుడు

- మిగతా ఏడుగురు ఎక్కడ?
- తలనీలాలు, పాత్ర సామానుల వేలాలు తూచ్..
- కౌలు భూముల వేలాలు లేవోచ్



ఉరవకొండ, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
పలు వేలం పాటలు వాయిదా వేశారు. ఆశించిన సా-యిలో ఆదాయం రానందుకు అధికారులు వాయిదా వేశారు. తలనీలాల వేలం పాటకు 8 మంది డిపాజిట్ చెల్లించగా కేవలం ఒకే ఒక్క పాటదారు హాజరు అయ్యారు. మిగతా ఏడుగురు గైర్ హాజరైయ్యారు దేవ-స్థాన భూములు కౌలు వేలం పాటలు సైతం వాయిదా వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఉరవకొండ మండలంపెన్నహోబిలం
దేవస్థానము లో తలనీలాలు ప్రోగు చేసుకోను హక్కు కోసం 08 మంది డిపాజిట్ జమ చేయగా ఒక్క పాటదారుడే మాత్రమే పాట పాడినారు, రూ.21,00,000/- దగ్గర పాట ఆగినది, పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు పాట పాడుకొనుటకు ఎవ్వరు ముందుకు రాలేదు కలగలపు బియ్యము బేడలు అమ్ముకొను హక్కుకు 04 మంది డిపాజిట్టు కట్టగ 1కేజి కి రూ.20/- ప్రకారం సి.రాము, కోనాపురము అను వారు పాట దక్కించుకున్నారు. గతములో కంటే ఈ సంవత్సరము తలనీలాలు ప్రోగు చేసుకోను హక్కు, పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు సరైన పాటరానందున వేలము పాట నిలుపుదల చేసి వాయిదా వేయడం జరిగినది. మరియు మధ్యాహ్నం 01:00 గంటలకు దేవస్థానం సంబంధించిన భూములు కౌలుకు ఇచ్చుటకు వేలము నిర్వహించగా గుత్తదారులు ఎవ్వరు ముందుకు రానందున వేలము వాయిదా వేయడమైనది.
ఈ కార్యక్రమము లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సి.యన్ తిరుమల రెడ్డి , పర్యవేక్షణాధికారి సత్యసాయి జిల్లా దేవదాయ శాఖ అధికారి బి. నరసింహ రాజు సమక్షంలో నిర్వహించడం జరిగినది

## పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం




యాడికి, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని యాడికి రైతు సేవా కేంద్రంలో పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమాన్ని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు సేవ కేంద్రాలలో పనిచేసే సిబ్బందికి పంటకోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యత, విధానాలుపై అవగాహన కల్పించారు. పంట కోత ప్రయోగాలు నిర్వహించేటప్పుడు ముందుగానే ఉన్నతాధికారులకు తెలియజేయాలని దిగుబడి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అలా చేయని పక్షంలో ఆ గ్రామాలకు వచ్చే ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్సులలో సమస్యలు తలెత్తుతాయని అందువల్ల పంటకోత ప్రయోగాల నిర్వహణలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని చేయాలని, అలాగే వ్యవసాయ పథకాలలో పురోగతి మరియు పంట నమోదు ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని ప్రతి సర్వే నెంబర్లను పంట వేసి ఉన్న లేక బీడు భూమ-లైన ప్రతీ రికార్డు ఆన్లైన్లో వచ్చేలాగా చూసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోయాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, అర్ధగణాంక శాఖ సహాయ అధికారి శ్రీనివాస్ నాయక్ మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం



కూడేరు, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ,చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం కలగళ్ల గ్రామంలోని యూత్ ను గ్రామస్తులను ఉద్దేశించి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెన్ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు,క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహనాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి ఎయిడ్స్,వ్యాధిఎలావస్తుంది, ఎలా వ్యాపించదు, ఆ వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలా సమాజములో కలసి జీవించాలి.హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, మరియు హెచ్.ఐ.వి,ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ రాజేశ్వరి,యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఆలయాల పునర్నిర్మాణాలకు సహకారం అందించండి



అనంతపురం, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని ఆలయాల పునర్నిర్మాణం, ఇతర సౌకర్యాల కల్పనకు సహకారం అందించాలని.. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతులు త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం మొత్తం అంచనా వ్యయంలో ఇరువై శాతం దాతల సహకారం తీసుకోవాలని ఉందని.. అయితే అంత మొత్తంలో దాతల నుంచి సమకూరే అవకాశం లేదన్నారు. అందుకే దాతల సహకారాన్ని దయచేసి పది శాతం తగ్గించాలని కోరారు. మిగిలిన తొంబ్బై శాతంకి సంబంధించి పూర్తి అంచనా వ్యయాన్ని కామన్ గుడ్ ఫండ్ (సి జీ యఫ్) నుంచి మంజూరు చేయాలని అభ్యర్థించారు. దీనిపై మంత్రి రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. మొదటి రోడ్డు ఆలయంతో పాటు మిగిలిన ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## యాడికి కాలువకు నీటిని విడుదల జెసి ప్రభాకర్ రెడ్డి





యాడికి, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
పెద్దవడుగూరు మండలం లక్షుంపల్లి గ్రామ సమీపంలోని హెడ్ రెగ్యులేటర్ నుంచి యాడికి కాలువకు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జల హారతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గత 60 రోజులుగా తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి యాడికి మండల ప్రజలకు నీళ్లు అందించాలనే ఉద్దేశంతో కాలువలకు సకాలంలో సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. కాలువకు నీటి విడుదలతో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, మాదాల అనిల్, రవి కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు, పెద్దవడుగూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అగ్రిగోల్డ్ ప్రహరీ గోడను నిర్మించండి.సిపిఐ పార్టీ డిమాండ్




కూడేరు, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కమ్మూరు వద్దఅగ్రిగోల్డ్ వెంచర్లో నిర్మించిన ప్రహరీ గోడ, సెక్యూరిటీ రూమ్ ను కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారని.వాటిని తిరిగి యాదవిధిగా నిర్మించాలని మంగళవారం తహసీల్దార్ కార్య లయంలో తహసీల్దార్ మహబూబ్ భాష కు సిపిఐ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బి కేశవ రెడ్డి.అగ్రిగోల్డ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర లు వివరించారు వెంచర్ లేకపోవడం తో ఆశాంగిక కార్య కలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు, వెంటనే వాటిని పునర్మించి అగ్రి గోల్డ్ వెంచర్ ను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, సభ్యుల శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర,సహాయ కార్యదర్శి మలరాయుడు, రైతు సంఘము మండల. కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమం



ఆత్మకూరు, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా , ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు తేది 24-9-2025 , బుధవారం ఉదయం 9 గంటలకు దేవస్థానంలో హుండీ లెక్కింపు హిందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపబడును . ఈ కార్యక్రమంలో పాల్గొనువారు సాంప్రదాయ దుస్తులు ( పంచ ,కండువా ) ధరించి పాల్గొనవలసినదిగా కొరడమైనది .

## నేడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు



ఆత్మకూరు, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా , ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవ-స్థానం నందు తేది 24-9-2025 , బుధవారం ఉదయం 9 గంటలకు దేవ-స్థానంలో హుండీ లెక్కింపు హిందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపబడును . ఈ కార్యక్రమంలో పాల్గొనువారు సాంప్రదాయ దుస్తులు ( పంచ ,కండువా ) ధరించి పాల్గొనవలసినదిగా కొరడమైనది .

## నేడు ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులకు, కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం




కూడేరు, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని బుధవారం రోజున 24-9-2024 న ప్రభుత్వం పి ఎ ఐ 2.0 అని నూతన సూచికను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. కావున పి ఎ ఐ 2.0 సూచికలోని వివిధ అంశాలను గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు ఒకరోజ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో మన పంచాయతీ అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శుల పాత్ర కీలకంగా ఉంటుంది. ఈ శిక్షణ కార్యక్రమం బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. కావున విశ్వసనీయ సమాచారం మేరకు ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సి ఉంటుందని తెలియజేయడమైనది.

## దేవి నవరాత్రులు పురస్కరించుకొని శ్రీ చౌడేశ్వరి దేవి కి ప్రత్యేక పూజలు



కూడేరు, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో శ్రీచౌడేశ్వరి దేవి, దేవి నవరాత్రుల ను పురస్కరించుకొని చౌడేశ్వరి దేవి అమ్మవారు గాయత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రులు సందర్భంగా గ్రామస్తులు చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



AP 4PG 24 09 2025 WEDNESDAYY qxp_Layout 1 24-09-2025 05:58 AM Page 3



## పాల్తూరులో 8వ రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం.



ఉరవకొండ, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
విడపనకల్ మండలం పాల్తూరు గ్రామంలో రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్ బ్యులారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,పిడి నాగమణి,సిడిపిఓ శ్రీదేవి,ఏసిడిపిఓ ఎల్లమ్మ,డిస్టిక్ కోఆర్డినేటర్ రామ్మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని,బాల్యదశ సంరక్షణకు తల్లిదండ్రులు ఇరువురు తగుచర్యలు తీసుకోని,శిశుపోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఫాస్ట్ ఫుడ్ తో పాటు ఉప్పు,చక్కెర,నూనె వంటి పదార్థాలను వీలైనంత వరకు తక్కువ మోతాదులో వినియోగించాలని,కాయగూరలు,ఆకుకూరలు వాడకం పెంచాలని అప్పుడే సమతుల్య ఆహారం,సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా బాలింతలకు సామూహిక సీమంతాలు,చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయ కుమారి,పుష్పావతి,అంగన్వాడీ టీచర్స్ దుర్గాదేవి,హేమలత,అంగన్వాడి హెల్పర్స్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంత జిల్లాలో కాంగ్రెస్ లో పెద్ద ఎత్తున చేరిక
### -పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి



ఉరవకొండ, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో గుంతకల్ నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన హాఫిజ్ అబ్దుల్ మాలిక్, డాక్టర్ అక్బర్ సాబ్, రహిమాన్ సాబ్, సున్ని గౌస్ పీరా, జమీల్ సాబ్, కరీం సాబ్, గోపాల్ తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మధు సూధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి కు బుద్ధి చెప్పి గద్దె దింపుతూ కాంగ్రెస్ పార్టీలో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా శ్రీమతి షర్మిల రెడ్డి ని చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నవాజ్, ఫిరోజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్, గుంతకల్లు టౌన్ మాజీ నగర అధ్యక్షులు మహేంద్ర, రామచంద్ర, జిలాన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థనారి స శక్త్ పరివార్ అభినయ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామంలో స్వస్థనారి స శక్త్ పరివార్ అభినయ్ అవగాహన కార్యక్రమం లో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం కోసం ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది . స్త్రీలు వారి ఆరోగ్య విషయం పట్ల జాగ్రత్తలు వహించాలని ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటుచేసిన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాలలోని వైద్యులు బీపీ, షుగర్ , రక్త పరీక్ష, దీర్ఘకాలిక రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది. అంగనవాడి కేంద్రాల ద్వారా స్త్రీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారాలు పంపిణీ చేయడం జరుగుతుంది. అంగనవాడి సెంటర్ వారు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన , కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగరాజు, జైపాల్, రవీంద్రారెడ్డి నరసేగౌడ్ ,బిజెపి నాయకులు చంద్రశేఖర్ పురుషోత్తం ముదరాజు నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు 66 సంవత్సరాలు లీజు విధానాన్ని రద్దు చేయాలి. మల్లెల ప్రసాద్




ఉరవకొండ, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వైద్య విద్య చదువుకోవడానికి అడ్డుగా ఉన్న 107, 108. జీవోలను రద్దు చేయాలని మంగళవారం కణేకల్ మండలం డా " బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు పీడీ ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ
రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంలో ఉన్న17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతితో నిధులు సమకూర్చింది,ఈ కళాశాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కు దూరం చేసే విధంగా 107, 108 జీవోను తీసుకొచ్చాయని, మా ప్రభుత్వం వైద్య విద్యార్థులకు అండగా నిలుస్తుందని లోకేష్ బాబు తన యువగలం పాదయాత్రలో వైద్య విద్యార్థులందరికీ సమాన విద్యను అందిస్తామని ఉచిత విద్యను అందిస్తామని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం తీసుకొచ్చిన 17 వైద్య కళాశాలలకు సంబంధించి 1800 మెడికల్ సీట్లు రద్దు చేయమని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ లకు లేఖ రాయడం చాలా దుర్మార్గం 80 శాతం నిర్మాణం పూర్తి చేసుకొని ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నాయి ఆ కళాశాలలను 66 సంవత్సరాలు లీజుకు ఇచ్చే విధంగా %ూ%4 విధానాన్ని తీసుకువచ్చి వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తిగా దూరం చేయడమే అవుతుంది దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి వెంటనే పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి 107, 108 జీవోలను రద్దు చేయాలి కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని రద్దు చేసి 17 వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబా పక్రుద్దీన్ నాయకులు శ్రీకాంత్,సురేష్,సతీష్, ఆర్ సురేష్, అనిల్,గంగిరెడ్డి,వీరేష్, చరణ్,నరేష్, చిన్న,రంజిత్, తదితరులు పాల్గొన్నారు

## సమతుల్య ఆహారం-సంపూర్ణ ఆరోగ్యం



ఉరవకొండ, సెప్టెంబర్ 23(అనంత ప్రభ)
విడపనకల్ మండలం పాల్తూరు గ్రామంలో రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్ బ్యులారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,పిడి నాగమణి,సిడిపిఓ శ్రీదేవి,ఏసిడిపిఓ ఎల్లమ్మ,డిస్టిక్ కోఆర్డినేటర్ రామ్మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని,బాల్యదశ సంరక్షణకు తల్లిదండ్రులు ఇరువురు తగుచర్యలు తీసుకోని,శిశుపోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఫాస్ట్ ఫుడ్ తో పాటు ఉప్పు,చక్కెర,నూనె వంటి పదార్థాలను వీలైనంత వరకు తక్కువ మోతాదులో వినియోగించాలని, కాయగూరలు, ఆకుకూరలు వాడకం పెంచాలని అప్పుడే సమతుల్య ఆహారం,సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా బాలింతలకు సామూహిక సీమంతాలు,చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయ కుమారి,పుష్పావతి,అంగన్వాడీ టీచర్స్ దుర్గాదేవి,హేమలత, అంగన్వాడి హెల్పర్స్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యస్ ఆర్ ఐ టి కళాశాల విద్యార్థి మరణంపై నిగ్గు తేల్చాలిఅనంతపురము లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన



ఉరవకొండ, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
యస్ ఆర్ ఐ టి కళాశాల విద్యార్థి మరణంపై నిగ్గు తేల్చాలని మంగళవారం విద్యార్థి సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా సిద్ధూ, మాట్లాడుతూ ఎస్ఆర్ఐటి కళాశాలలో విద్యార్థిని మరణించి ఇన్ని రోజులు అవుతున్న ప్రభుత్వం ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు ఒక పక్క విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కోటున్న ఇప్పటికీ ప్రభుత్వం కనీసం విద్యార్థి మరణపై కారణాలు చెప్పడం లేదని ప్రభుత్వన్నీ తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలపడం జరిగింది.
యస్ ఆర్ ఐ టి కళాశాలలో చోటు చేసుకున్న విద్యార్థి మరణం ఒక్క వ్యక్తిగత దురదృష్టం కాదు. ఇది ప్రైవేట్ విద్యా వ్యవస్థలో నెలకొన్న దోపిడీ, నిర్లక్ష్యం, అణచివేతలకు నిదర్శనం. విద్యార్థులు విద్యను పొందడానికి కళాశాలల్లో అడుగుపెడితే, ఆ ప్రదేశం జ్ఞానం ఇచ్చే ఆలయం కావాలి గానీ, ప్రాణాలను బలి తీసుకునే ఉరితాడుగా మారకూడదు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రైవేట్ కళాశాలల దోపిడీతో ఇవాళ అదే వాస్తవం అవుతోంది.

ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు, దోపిడీ విధానాలు, మానసిక ఒత్తిళ్లతో విద్యార్థుల జీవితాలను దారుణంగా ప్రభావితం చేస్తున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్యం, మానవీయ విలువల లోపం, విద్యార్థుల సమస్యల పట్ల అసంవేదన వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ ప్రశ్న ఏదంటే %-% ఈ పరిస్థితికి అసలు బాధ్యుడు ఎవరు?

ఇలాంటి ఘటనలపై మౌనం వహించడం అంటే విద్యార్థి ప్రాణాలపై రాజీ పడటమే. విద్యార్థుల హక్కులను కాపాడటం, భద్రతను నిర్ధారించడం, మానసిక ఒత్తిడుల నుంచి విముక్తి కలిగే విధంగా విద్యా విధానాన్ని మార్చడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

విద్యార్థి మరణంపై ప్రభుత్వం ఇప్పటికీ చర్యలు తీసుకోకపోతే, అది విద్యా హంతక పాలన అనే ముద్రను తప్పించుకోలేరు. విద్యార్థుల ప్రాణాలు తేలికైనవికావు. బాధ్యులపై సచ్చిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ దోపిడీని అరికట్టాలి.
ఈ కార్యక్రమంలో ఏ ఐ యస్ ఏ జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర , ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి సిద్దు మరియు ఏ ఐ యస్ ఏ నాయకులు ప్రతాప్ , మరియు శివ , తేజ తదితరులు పాల్గొన్నారు

## చైర్మన్ కాని చైర్మన్ తోపెన్నాహోబిలం సిబ్బంది తంటా



ఉరవకొండ, సెప్టెంబర్ 23 (అనంత ప్రభ)
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ నియామకం ఇప్పటివరకు జరగలేదు. అయితే ఇటీవల జిల్లాకు ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఓ పచ్చ పత్రిక లో పెన్నహోబిలం పాలకమండలి మరియు ట్రస్ట్ చైర్మన్ హోదా అంటూ ఓ టిడిపి నాయకుడు తమకు తాము ముందస్తు ప్రకటన వేయించటంతో పలువురు భక్తులు నివ్వెర పోయారు. అధికారికంగా ఇప్పటివరకు నియామకం జరగలేదు. ఈ పోస్టు తనకే దక్కుతుందన్న అతి విశ్వాసంతో ఆయన ఆ ప్రకటన గుప్పించారు. అప్పటినుంచి దేవస్థాన సిబ్బందిపై, అధికారులపై ఆ నాయకుడు పెత్తనం చెలాయించటంతో సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారు. ఇల్లు కట్టకనే ఎలకల రావిడి అన్న చందంగా ఆయన తీరు మారినట్లు సిబ్బంది విమర్శలు గుప్పిస్తున్నారు. కొందరు సిబ్బంది నాయకుని చర్యల పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.మరికొందరు
పాలకమండలి చైర్మన్ నియామకం, ప్రమాణ స్వీకారోత్సవానికి ముందే ఆ నాయకుని చర్యలతో సిబ్బందిలో లుకలుకలు మొదలయ్యాయి.. అతని చర్యలను ఖండిస్తే ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో అని మరికొందరిలో భయాందోళనలు అల్లుకున్నాయి.
పాలకమండలి ఆశావాహుల్లో ఇది మింగుడు పడటం లేదు. పాలకమండలి చైర్మన్ పదవి కోసం భాజపా పార్టీ ఉరవకొండ ప్రాంతానికి చెందిన ఓ మహిళా నేత రేసులో ఉన్నారు. అనధికారిక చైర్మన్ గా ప్రకటించుకున్న వ్యక్తికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అండదండలు ఉండగా, మహిళా బిజెపి నేతకు అగ్ర నేత దగ్గుపాటి పురందేశ్వరి తో కలిగి ఉన్నాయి. మహిళా కోటా కింద దక్కే అవకాశం ఉంది. వీటికి తోడు శ్రీ శక్తి పథకం కింద మహిళలకు ఇప్పటికే చంద్రన్న ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నారు. బిజెపి నేతకు ఇది రెండవ ప్లస్ పాయింట్. వీటికి తోడు పదవుల పందేరంలో బిజెపి కూటమి భాగస్వామిగా ఉంది. ఆ కోట కింద అయినా పదవి లభించే ఛాన్సు అధికంగా ఉంది. ఎవరికి వారే చైర్మన్ హోదా తమకు దక్కుతుందంటే తమకు దక్కుతుందనే భావనలు వారి వారిలో నెలకొన్నాయి.
అయితే అనధికారిక హోదాలో చైర్మన్ కాకమునుపే చైర్మన్ అంటూ ప్రకటనలు గుప్పించటం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. అనధికార హోదాలో సిబ్బందిపై పెత్తనం జులుము ప్రదర్శించడం సరికాదనే భావనలు సిబ్బంది సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు.
ఏది ఏమైనాప్పటికీ కూటమి భాగస్వామ్య పార్టీ బిజెపి మహిళా నేతకు దక్కుతుందా లేక టిడిపి నేతకు దక్కుతుందా అనే విషయంలో పెద్ద ఎత్తున హాట్ టాపిక్ గా చర్చ కొనసాగుతుంది.

## ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ – ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ – ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహాయపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్–ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మారుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో దొరికే పీల్ – ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ – ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్..

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్‌కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ఎగ్ వైట్ పీల్ – ఆఫ్ మాస్క్..

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ – ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని తయారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10–15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

కాఫీ పీల్ – ఆఫ్ మాస్క్..

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్యా ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్–ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను




AP 4PG 24 09 2025 WEDNESDAYY qxp_Layout 1 24-09-2025 05:58 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com